184) మలహరి/ద్విజావంతి

ప॥ అనంతాపరాధి నేను అటుగాను శరణంటిని। యెనలేనినీగుణాలు యేమిచూచేనయ్యా॥

చ॥ దగ్గరి కొలుతు నాతరతమ్య మెంచుకోను। సిగ్గువడ నిట్టె నిన్ను జేరి పాడుదు।
వొగ్గి విన్నపాలుసేతు వుబ్బున జిత్తమెరగ। యెగ్గు లెంచితే నావల్ల నెన్ని లేవయ్యా॥

చ॥ పాదాలంటి మొక్కుదును పరిశుద్ధి దలచను। సాదించి కొలువవత్తు సత్వ చూడను।
యేదెసనైనా నుతింతు యెంగిలినోరని మాన। పాదుగా విచారించితే బలు మూఢుడనయ్యా॥

చ॥ మంచముపై దలపోతు మందెమేళమనియన। కంచముకూడర్పింతు గాదననేర।
యెంచగ శ్రీవేంకటేశ యిన్నిటా నీబంట నైతి। పంచల జూచితే నీపాలివాడనయ్యా|||